నీరు

ఫ్రాంటిసెక్ లెబన్‌హార్డు

నీటి వనరులను ఇప్పటివలెనే సరిగా సురక్షించుకోక, సరిగా వినియోగ పరచుకోక వుంటే మానవజాతి ఈ శతాబ్దం చివరకు నీటి కరవులో నశించి పోతుంది అని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రాగ్ దగ్గరి షోల్డ్ నిత్యనిద్యాలయాలలోని నీటి వనరుల శాఖాధిపతి అయిన జాక్‌మిక్ నెమెక్ ఈవిషయంలో ఎన్నో పరిశోధనలు జరిపారు. మరొక 50 యేళ్ళలో తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడుకుండని ఆచార్య నెమెక్ అభిప్రాయం. నీటికి మారుగా ఇంకేదీ లేక పోవడం వలన, సముద్రపునీటిని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు మానవుడు.

మొత్తం నీటిలో 98 శాతం సముద్రాలలో వుంది. ఒకశాతం నీరు మంచుగా ఘనీభవించి వుంది: పోగా మిగిలిన ఒక్కశాతం నీరే అవిరిగా, మేఘాలుగా వర్షాలుగా నదులుగా చంక్రమణం చేస్తున్నది. ఇపుడు రోజుకు 55 మిలియన్ల గ్యాలన్ల సముద్రపు నీటిని శుద్ధం చేస్తున్నారు. మరొక పదేళ్ళలో, రోజుకు 200మిలియన్ల గ్యాలన్ల సముద్రపు నీటిని శుద్ధం చేసి వాడుతారు. అణుశక్తి సాయంతో ఇంకా ఇంకా ఎక్కువగా సముద్రపు నీటిని వాడడానికి వీలవుతుందని నెమెక్ అంటారు.

42 సంవత్సరాల నెమెక్ యుద్ధానంతరం ప్రాగ్ సాంకేతిక విశ్వవిద్యాలయంలో హైడ్రాలిక్ ఇంజనీరింగ్ చదువుతుండగా, ఆయనదృష్టి నీటి మీదకు మళ్ళింది. ఆ నాటి నుండి నేటివరకు నీరు నెమెక్ పరిశోధనలకు కేంద్రమయింది. 1959 లో ఆయన బాగ్దాద్ విశ్వవిద్యాలయంలో ఆచార్యుడుగా చేరాడు. మళ్ళీ 1968 లో ఆయనను యునెస్కో బాగ్దాదుకు పంపింది.

కరువులు : వరదలు

"బాగ్దాద్‌లో వుండగా రెండు జటిల సమస్యలను నేను ఆలోచించాను వర్తమాన దేశాలలో, వరదలను నిరోధించడం ఒక సమస్య నీటి ఎద్దడి ప్రాంతాలకు నీటిని అందించడం రెండవ సమస్య. అయితే నీటి విషయంలో ఎంతో అశ్రద్ధ కనబడుతూంది. ఉదాహరణకు నహారా ఎడారిపైన ఎంత పొడిపొడిగా వుంది, ఆ ఉపరితలం దిగువ అంత నీరు వున్నది. ఈ విషయమై యునెస్కోవారిప్పుడిప్పుడే అన్వేషణ మొదలుపెట్టారు," అని చెప్పాడు నెమెక్.

ఆయన ఇంకా ఇట్లా అన్నాడు :

"ఎవుడో తండ్రమండలంలో జలాల కోసం అన్వేషించడానికన్న ఈ భూమిమీద మనం చేయవలసిన ముఖ్యమైన పనులెన్నో వున్నాయి. ఉదకశాస్త్రం ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలి. ఇప్పటికింకా వర్షం ప్రారంభ మవడానికి హేతువేమిటో తెలియదు మనకు. ఈ భూగ్రహంమీద ఎంత నీరుందనికాని, వర్షాలను అదుపులో పెట్టడంకాని మనకు తెలియదు. ప్రకృతి వానల రూపేణా వరదల రూపేణా విలయతాండవం చేసినప్పుడు ఎట్లా ఎదుర్కోవాలో తెలియదు మనకు. యూరపు కప్పు అనదగిన జెకోస్లావేకియా నానుకుని మూడుసముద్రాలున్నాయి. సంవత్సరానికి అరేడువందల మిల్లీమీటర్లచొప్పున వర్షపునీటితో చాలా కొద్దిభాగాన్ని మాత్రమే డాన్యూబ్‌నదిద్వారా వాడుకోగల్గుతున్నాము. వర్షపునీటిని సరిగా నిలువచేసి దానిని నిమ్నమైనంగా వుంచడమే మనంచేయగలిగినపని"

నీటినికలుషితం చేయకుండా వుండడానికి శాసనాలు జారీచేసిన మొదటిదేశాలలో జెకోస్లావేకియా ఒకటి. ఈ శాసనాలను రూపొందించడంలో నెమెక్‌చాలా తోడ్పడ్డాడు. నీటినికలుషితం చేసినవారికి జుల్మానా విధించడంద్వారా గతసంవత్సరం ఎనిమిది మిలియన్ల క్రౌనులు వసూలయ్యాయి. కాని ఈ విషయమై ఇంకా కఠినతరమైన శాసనాలు చేయవలసిన అవసరం వుందని భావిస్తున్నాడు. ప్రతి ఏడాదీ నీటిని శుభ్రం చేయడానికై 500 మిలియన్ల క్రౌనులు ఖర్చు చేయవలసివుంటుంది. ప్రాగ్ నగరానికి కావలసిన నీటిలో నగభాగం వ్లాట్‌వా నదినుండి లభిస్తుంది.

నీటిని గురించి, నీటి వనరుల గురించి అనేక పరిశోధనలు జరిపిన నెమెక్, యునెస్కోవారి ఇంటర్నేషనల్ హైడ్రలాజికల్ దశాబ్ద కార్యక్రమనిర్వహణలో ప్రశంసనీయమైన పాత్ర నిర్వహించాడు. ఆయన అమెరికా, కెనడా, రష్యా, బ్రిటన్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, మెక్సికో మొదలగు దేశాలలో పర్యటించి ప్రసంగాలు చేశాడు. ప్రాగ్‌లో ఆయన యునెస్కో ప్రతిపాదించిన ఆసియాలోని ఉదకశాస్త్ర పటనాన్ని నిర్వహించాడు. గత సంవత్సరం నెమెక్ ఆడిస్ అబాబాలో జరిగిన ఒక గోష్ఠికి ఐక్యరాజ్య సమితి పనువున వెళ్ళాడు. ఇప్పుడాయన ప్రసంత వాతావరణం శాస్త్ర సంస్థలోని హైడ్రో మెటీరియాలజీ విభాగపు అధిపతిగా జినీవాలో రెండేళ్ళపాటుంటాడు.

"ఎక్కడవున్నా సరే విజ్ఞాన శాస్త్రమే నా ప్రధాన ధ్యేయం : నదవులూ, అధికారాలూ కాదు." అంటారు ఆచార్య నెమెక్.

జర్మనీలో కొత్తరకం వింత బైసికిలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది, కోపెన్‌హేగన్‌లో 1910 లో జరిగిన సోషలిస్టు మహిళల రెండవ అంతర్జాతీయ మహాసభలో తమహక్కుల కోసం ఉమ్మడిగా పోరాడేందుకు ప్రపంచ మహిళలు సమైక్యత గావాలని, ప్రతి సంవత్సరం మార్చి 8 వ తేదీ ప్రపంచ మహిళల సౌహార్ద దినంగా, ఉమ్మడిహక్కుల పోరాట దినంగా జరపాలని నిర్ణయించారు.

అప్పటి నుండి ప్రపంచం నలుమూలల మహిళలు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిపి, యుద్ధానికి వ్యతిరేకంగా శాంతి కొరకు; నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో మహిళల కనీస జీవన సౌకర్యాల్ల కోసం, సాంఘిక, ఆర్థిక, హక్కుల కోసం జరిపే పోరాటాలను బలపరుస్తున్నారు. యింకా వలస దేశాలలో ప్రయత్నస్త్రీలవిముక్తికి తమ చేతనైనంత సహాయం చేస్తున్నారు.

సోషలిస్టు దేశాలలో స్త్రీ అసమానత్వాన్ని తొలగించుతూ అనేక చట్టాలు చేయబడినాయి. చట్టాలు చేయటమేగాక ఆచరణలో స్త్రీ, పురుషుల సమానత్వం గ్యారంటీ చేయబడుతూంది. కుటుంబంలో పొలాల్లో, ఫ్యాక్టరీలలో స్త్రీలకు సమానహక్కులు, సమాన వేతనాలు, సమాన హోదాలు లభించుతున్నాయి.

కాని పెట్టుబడిదారీ దేశాలలో స్త్రీలకు విద్యా, విజ్ఞానాలు కొంత లభ్యమైనప్పటికీ వారి సాంఘిక, ఆర్థిక అసమానతలు ఇంకా తొలగిపోలేదు. స్త్రీలు ఆర్థిక దాస్యం చేస్తూనే ఉన్నారు. గతి లేక తిండి కోసం తమ శీలాన్ని అమ్ముకొని పరువు వృత్తితో జీవించే మహిళల పెట్టుబడిదారీదేశాల్లో అసంఖ్యాకంగా ఉన్నారు.

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన భారతదేశం వంటి దేశంలో మహిళలు తమ హక్కులకోసం పోరాడుతున్నారు. జాతీయోద్యమంలో పాల్గొనే చైతన్యం పొందారు. తరువాత కొంతవరకు విద్యా విజ్ఞానాలు పొందారు. కాని ఈనాటికీ పురుషులతో సరిసమానావకాశాలులేక; ఇంకా ఎంతో వెనుకబడి వున్నారు. వారికింకా సంపూర్ణవారసత్వ హక్కు రాలేదు. వరకట్నాల వంటి దురాచారాలు స్త్రీలను కృంగదీస్తున్నాయి.

అందుచేత భారత మహిళలు ఇంకా తమ హక్కుల కోసం పోరాడవలసి వుంది. మార్చి 8 న భారత మహిళా జాతీయసమాఖ్య ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. తమ హక్కుల కోసం ద్విగుణీకృతంగా ఆందోళన జరపాలని సభలలో విజ్ఞప్తి చేయబడినాయి.

మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంలో సోవియట్ మహిళలు భారత మహిళలకు తమ సందేశం పంపుతూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కథా నిక

లౌక్యుడు - ఆదర్శవాది

సౌదుం జయరాం

తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అనుకునే తత్వం నాది. మనుషుల్ని అంతనా కట్టడంలోనూ, అర్థం చేసుకోవడంలోనూ, నేను ఎప్పుడూ పొరపాటేపడతాను. జీవితానుభవం లేని వాళ్ల పొరపాటు పడటంలో తప్పు లేదు. కానీ నా పొరపాటును నేనుస్వయంగా గ్రహించలేను. కనువిప్పు కలిగించడానికి మరొకరి సహాయం కావాలి. నాకు చాలా సార్లు కనువిప్పు కలిగించినవారు నారాయణ.

నారాయణ దండిగా జీవితానుభవం వున్నవాడు. లౌక్యుడు. ఇది నారాయణపట్ల నాకున్న అభిప్రాయం. ఇంతకుమించి అతని గుణగణాల్ని గురించివివరడం సాధ్యంకాదు. ఎందుకంటేనారాయణపట్ల తలకొఅభిప్రాయం వుంది. మా ఎమ్మెల్యేనో, మా జిల్లా డాక్టరు భార్యనో, మా మునిసిపల్ చేయిర్‌మనినో, నారాయణ విషయం ప్రశ్నిస్తే "అబ్బే నారాయణ కేమండి. చాలామంచివాడు ఏ పని పురమాయించినా ఇష్టేక్షణాలమీద చేసిపెడతాడు" అని మంచికొంప్లిమెంటే పారేస్తాడు.

ఈ తరగతికాక కొంచెం కింది తరగతికి వెళ్ళి నారాయణను గూర్చి మీరు ప్రశ్నిస్తే,- "వాడా, ఆ దాపర్ వెధవ..." పోనిద్దూ అయిపుట్టిన ప్రతి వెధవ అభిప్రాయాలకూ మనం విలువ ఇవ్వాలా అనుకుంటే క్లాసు మనుషుల కాంప్లిమెంటు చాలు. అలగాజనం అభిప్రాయాలకు ఎవడు విలువిస్తున్నాడుగనుక ఈ రోజుల్లో! అసలు నారాయణను తిట్టే వాళ్ళుకూడా పెద్దవాళ్ళ దగ్గర నని తగిలితే మళ్ళీ అతణ్ణే ఆశ్రయిస్తారు.

సరే ఆ విషయం అట్లా వుంచండి. నారాయణ నాకు కనువిప్పు కలిగించిన సంఘటన ఒకటి చెబుతాను.

నేను ఆఫీసు ఏదో సివిల్ శేసుకు సంబంధించిన లావుస్తుకాలు చూస్తున్నాను. నారాయణ వచ్చేడు. వచ్చీరాగానే "లాయరుగారూ, మనం సాయంత్రం రామాపురందాకా వెళ్ళిరావాలండీ" అన్నాడు.

"ఏమిటి విశేషం ?" అన్నాను.

"మా అబ్బాయికి అక్కడో పెళ్ళి సంబంధంవుంది. వెళ్ళిచూద్దాం" అన్నాడు.

"అవసరమని చెప్పాలంటండీ, మంచి చెడ్డల్లో పాలు పంచుకునేందుకు, మీరుగాక ఇంకెవరున్నారు నాకు ? ఆప్తులూ, బంధువులూ, అంతా మీలాటివాళ్ళే కదండీ నా కున్నది" అన్నాడు నారాయణ.

"సరేలెండిస్" అన్నాను.

ఏ మాట కామాటే చెప్పుకోవాలి. నేను సరేలెండి అన్నానంటే, నారాయణ నన్ను అప్తుడి కింద జమకట్టి అడిగాడని కాదు. అసలు నారాయణ నన్ను అప్తుని కింద ఎందుకు జమకట్టాడో, అందులో వున్న కిటుకేమిటో నాకు తెలుసు. నాకు జీవు వుందిగనక నారాయణ నన్ను అప్తుడి కింద జమకట్టాడు. వెళ్తున్నది పెళ్ళి సంబంధం చూడటానికి. జీవులో వెళ్ళడం, వక్కనడబ్బున్నవాడు. కాస్త సలుకుబడి వున్నవాడూ. వుండటం - నారాయణకు ఎంతయినా లాభిస్తుంది. అట్లా అని నేను నారాయణ లాభం కోరకు ఒప్పుకున్నాననుకునేరు అదేం కాదు. నా ప్రాప్తి:ను, మూడుపువ్వులూ ఆరుకాయలుగా వుండటానికి. నారాయణ మొదట్నుంచీ శక్తివంచన లేకుండా తోడ్పడుతున్నాడు. అట్లాంటి వాని కోర్కెను ఎలాకాదన గలను ? మనుషుల మధ్య ఆప్యాయతలూ, అనురాగాలు, లేకపోయినా - స్వప్రయోజనాల కోసమన్నా వున్నట్టు చూపాలికదా మరి ? (ఈ విద్య నారాయణవద్దగర నేర్చుకున్నదే)

సాయంత్రం మూడింటికి నారాయణ రెడీ అయివచ్చేడు. రామాపురం ఎంతో దూరంలేదు. గంటన్నర ప్రయాణం. అక్కడ పనిముగుసుకొని మళ్ళీ ఏడింటికి ఇల్లు చేరుకోవచ్చు. అనుకున్నది అనుకున్నట్టు జరిగివుంటే బాగానేవుండేది. కాని దారిలో వున్నట్టుండి వర్షం ప్రారంభమై జీపు బురదలో ఇరుక్కుపోయింది. ఏడింటికరకువర్షం తెరిపిలేకుండా కురుస్తూనేవుంది. మాకు ఏం చేయడానికీ తోచలేదు, వర్షం వెలిసినతర్వాత కూడా ప్రయాణం చేయడానికి వీల్లేకపోయింది. ముందుకు వెళ్ళాలన్నా, వెనక్కి వెళ్ళాలన్నా రోడ్డుగాదు దారిఅంతా జలమయం బురద జీవు కదిలించడానికి ఏమాత్రం వీల్లేదు.

"ఏంచేద్దామంటావు నారాయణా" అన్నాను "చేసేదేముంది? ఈ రాత్రికి ఎలానో యీ వూర్లో గడిపి పొద్దున్నే బయలుదేరుదాము అన్నాడు నారాయణ నిబ్బరంగా జీవు పుణ్యమా అని వూరు వున్నచోట ఇరుక్కుపోయింది.

వర్షం వెలిసాక, జీపుచుట్టూ పల్లెటూరు జనం అయితే మూగారుకాని, మా మంచి చెడ్డల్ని గురించి విచారించే నూనలు మట్టుకు కన్పించలేదు. జీపు ఎలా దిగబడిందో, దాన్ని ఎలా బయటకు తీయవచ్చో, మొదలయినవి వారికి తర్వనీయాంశాలయ్యాయి. మా తిండి తిప్పలు, పడకా - ఈ విషయాలు వారు పట్టించుకున్నట్టేలేదు. కానీ పటికి అవూరి కరణంగారు కామాలు వచ్చారు. వచ్చీరాంగానే "ఏం సార్ మీరు రెవిన్యూ డిపార్టుమెంటువాళ్ళు కాదుగదా?" అన్నాడు.

""కాదండీ" అన్నాను.

ఆ పెద్దమనిషి ఇంకేం మాట్లాడకుండా వెళ్ళిపోతున్నాడు. నారాయణ గబగబా వెళ్ళి ఆ పెద్దమనిషిని ఆపి గోడు వెళ్ళబోశాడు. "చూడండీ యిప్పుడు జీవు బయటకు తీసి వెళ్ళాలంటే అయ్యే పనికాదు. మాకు భోజనం గీజనం ఏం అవసరంలేదు. త్రాగడానికి కానిని పాలు, పరుకోవానికి ఇంత స్థలమూ దొరికితే చాలు తృప్తిపడతాము, ఈమాత్రం సాయం చెయ్యలేరా?"

నారాయణ కంఠంలో వ్యక్తమయిన దీనత్వానికి,ఆ పెద్దమనిషికి దయకలిగినట్టుంది.

"కానినిమెతుకులూ, పడకా ఏం భాగ్యం కానీండి. ఏదైనాకాస్త పరిశుభ్రంగా వుండారకడండి. ఈ ఎల్లెకొంపల్లో కష్టమండి. అదే ఆలోచిస్తున్నాను, ఆ మీద రామేశంగారి దగ్గరకువెళ్ళండి, అక్కడయితేమీకు అన్నీ లక్షణంగా అమరుతాయిఅన్నాడు ఆయన.

"ఎక్కడండీ ఆయనఇల్లు ?" నారాయణ అడిగాడు.

"వదండి చూపిస్తాను" అంటూ ఆయన దారితీశాడు.

"ఎవరండీ యీ రామేశంగారు ?" దారిలో నారాయణ ప్రశ్నించాడు. ఆ పెద్దమనిషి గొంతు సవరించి ప్రారంభించేడు. "రామేశంగారిపేరు మీకు తెలియక పోవడం చాలా ఆశ్చర్యంగా వుందే ? చాలా మందికి తెలుసండీ ఆయన. ఈ చుట్టుపట్ల ఆయన లాటి నిస్వార్థ ప్రజాసేవకుడు ఎక్కడున్నాడూ? పెళ్ళికూడా చేసుకోలేదండీ రామేశంగారు." సామ్యం వుందాలండీ...ఇట్లా సాగింది ఆయన విమర్శ.

రామేశంగారు కమ్యూనిస్టులని విమర్శిస్తుంటే నారాయణతంక లెగురవేశాడు. వినువినుం అన్నట్టు నన్ను మోచేత్తోవొడిచి అంపేడు.

ఉన్నట్టుండి ఆయన విమర్శ కాంగ్రెసు మీదికి మళ్ళేసరికి నారాయణ నిరాశ చెందేడు, రామేశంగారు కమ్యూనిస్టులని ఎంతఘాటుగా విమర్శించాడో అంతకు రెండింతలు ఘాటుగా కాంగ్రెసు వాదులనూ నిమర్శించేడు. "కాంగ్రెసువాళ్ళకి కావలసింది ప్రజల బాగోగులు కాదండీ పదవులు అధికారంకోసం నానాగడ్డీ అంటున్నాడు. పార్టీలో నీతితీతాయితీ అన్నవిలువ వ్యక్తమయ్యాక ఆ పార్టీ వున్నా ఒకటే వూడినాఒకటే. ఛీఛీ పీళ్ళ ప్రసక్తివస్తే దోకవస్తుందండి" అంటూ చీదరించుకున్నాడు. ఎంత చెడ్డా నారాయణా కాంగ్రెసు సరుకే. రామేశంగారి దోరణి మా వాడికి ఏమాత్రం నచ్చినట్టులేదు.

"అయితే ఇంతకీ మీకు నచ్చిన పార్టీ ఏదండి రామేశంగారూ ?" అన్నాడు నారాయణ.

"పార్టీలో ఏముందండి నా బొంద, అసలు ఇప్పుడు దేశానికి కావలసింది పార్టీలుకాదు. మనుషులు, ప్రజలకోసం, దేశంకోసం పాటుపడే మనుషులు కావాలి. త్యాగనిరతి కావాలి. ఏదో ఒక పార్టీకి, సిద్ధాంతానికి. కట్టుబడితే తప్పు. సేవ చెయ్యడానికి వీల్లేదా ఏమిటి ?" అన్నాడు ఆయన.

ఆయనతోనూ నారాయణ ఏకీభవించలేదు. నామట్టుకు నాకు ఆయన చెప్పేదంతా, నబలుగానే కనపడ్డది, కానేవట్లోనే. ఆయనవట్ల ఎక్కడలేని గురుత్వం పుట్టుకొచ్చింది.

మేము అనీ ఇనీ ముచ్చటించు కుంటూ గ్రామస్తులు కట్టారు ఈ వూరి పరిస్థితే చూడండి. పెద్ద పెద్ద భూస్వాములున్నారు. ఏ ఒక్కరూ ఒక వంద చందా చెయ్యరు. ఎట్లాగండీ సేవచెయ్యడం?" అన్నాడు ఆయన.

సేవ చెయ్యాలన్నా, దబ్బున్నవాళ్ళు సహకరించాలి. పాపం ఆయనతో ఎవరూ సరిగా సహకరిస్తున్నట్టులేదు. తన బాధని ఆయన వుపన్యాసంలో వ్యక్తం చేశాడు. త్యాగాన్ని గురించి గంటసేపు గ్రామస్తులకి బోధించేడు.

అయితే మాత్రమేంలాభం ? చందాలిస్తును పురుగును చూసినట్టు చూస్తున్నారు. నువ్వంటే నువ్వని ఒకరిమీద ఒకరు పెట్టుకుంటున్నారు.

సరిగ్గా ఈ సమయంలో, ఒక అద్భుతం, ఎవరూ వూహించని వరహాద్భుతం జరిగింది. మా నారాయణ రంగంమీద లేచి నిలబడ్డాడు. రామేశంగారి ఉపన్యాసం విని, నారాయణకూ ఏదో పూనకం వచ్చిందనీ, కానేవు వూకదంపు వుపన్యాసం శ్రోతలమీద రుద్దుతాడనీ, అనుకున్నాను, చిత్రం ! నా వూహ తప్పిపోయింది. నారాయణ చిన్న ఉపన్యాసం యిచ్చినమాట వాస్తవం. కానీ అది వూకదంపు వుపన్యాసం మట్టుకుకాదు. స్కూలు భవనంకొరకు, ఎవరూ చందాలు వెయ్యనవసరంలేదనీ, అంతా తనే భరిస్తాననీ, అయితే స్కూలుమాత్రం, తనపేరుమీద ఉండాలనీ, నారాయణ ఉపన్యాస సారాంశం :

నారాయణ ఉపన్యాసం అందరికీ షాక్ ఇచ్చింది. అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం అలుముకుంది. నారాయణను గురించి అంతా గుసగుసలు పోతున్నారు. నారాయణకు పిచ్చి పట్టడమో, లేదా నేను కలనడమో- ఏదో జరిగి వుండాలన్న అనుమానం కలగిందినాకు.

షాక్‌నుంచి అందరూ తేరుకొనేసరికి 5 నిమిషాలువట్టింది. అంతా నారాయణ చుట్టూచేరి, పొగడ్తలతో ఆకాశానికెత్తి

(మిగతా 6 వ పేజీలో)



సోమవారం రాత్రి అమెరికా ప్రయోగించిన అపొలో-9 చంద్రశకటం పైనున్న అమెరికన్ వ్యోమగాములు ముగ్గురు వరునగా కమాండర్ జేమ్సు మాక్‌డివిట్, డేవిడ్ స్కాట్, రస్సెల్ స్కెవికార్ట్ ఈ చంద్ర శకటమే వ్యోమగాములుసత్వరలో చంద్రగ్రహంమీద దింపుతుంది. పదిరోజులు భూమిచుట్టూ పరిభ్రమణ జరిపే ఈ కాలంలో చంద్రగ్రహ యాత్రకు అవసరమైన అన్నిప్రయోగాలను జరుపుతున్నారు. అపొలో తొమ్మిది ఈ ప్రయోగాలన్నిటిని జయప్రదంగా జరుపుతున్నట్లు తాజా వార్తలు తెలుపుతున్నాయి.

దేశాలు-వాటిపరిచయం -26

థాయ్‌లాండ్

థాయ్‌లాండ్ ఆగ్నేయాసియాలో రాజరిక పాలనలోనున్న స్వతంత్రదేశం 1949కి పూర్వం 'సయాం' దేశంగా పిలవబడేది. గత రెండువేల సంవత్సరాలుగా భారత్ థాయ్‌లాండ్ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు విలసిల్లుతున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదులు ఆగ్నేయాసియాలో రగిలిపెట్టిన దురాక్రమణ యుద్ధప్రభకారణం థాయ్‌లాండ్ నేడు ప్రధాన కేంద్రంగా వుంది. కమ్యూనిస్ట్‌వ్యతిరేకతంచుకోటగాభావింపబడిన థాయ్‌లాండ్‌లో నేడు దేశభక్తి సంఘటన నాయకత్వాన అభివృద్ధి నిరోధక థాయ్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరుగుతోంది.

థాయ్‌లాండ్‌లోని ప్రకృతిదృశ్యాలు ఎంతో రమణీయంగా వుంటాయి, దేశ వైశాల్యంలో అడవులు 60శాతం వ్యాపించి వున్నాయి. ఈ దేశం తెల్ల ఏనుగులకుకూడా ప్రసిద్ధికెక్కింది.

థాయ్‌లాండ్ వైశాల్యం 1,97,243 చదరపు మైళ్ళు. జనాభా 3 కోట్ల 30 లక్షలు. ముఖ్యపట్టణం బాంకాక్. ఈ నగర జనాభా 18 లక్షలు. మీనామ్ నది ఒడ్డునవున్న బాంకాక్‌లో కాలువలు విరివిగా వ్యాపించి వుండడంవల్ల నగర జనాభాలో పెక్కుమంది పడవల్లో కాపురం చేస్తున్నారు.

చారిత్రక నేపథ్యం

థాయ్‌లాండ్ రెండు వేల సంవత్సరాల ఉజ్వల చరిత్ర గల దేశం క్రీ. శ. 1వ దశాబ్దంలో భారతీయ సంస్కృతి, హిందూ మతం థాయ్‌లాండ్‌లో వ్యాపించాయి. అటు తర్వాత బౌద్ధ మతం వ్యాపించింది. ఆసియా దేశాల్లో వలస ప్రాంతాల కోసం బయలుదేరిన పోర్చుగీస్ వారు 16 వ శతాబ్దంలో థాయ్‌లాండ్‌తీర ప్రాంతంలో ప్రవేశించారు. 18వశతాబ్దంనుండి ఈదేశంయొక్క ఆధునిక చరిత్ర ప్రారంభమయింది. 1782లో సింహాసనానికి వచ్చిన రాజవంశమే ప్రస్తుతకీ ఆ దేశాన్ని పాలిస్తోంది. 19వ శతాబ్దంలో పెక్కు ఆసియా దేశాలను తమ పాదాక్రాంతం చేసుకొన్న బ్రిటిష్, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు థాయ్‌లాండ్ ఆక్రమణ కోసం పేచీపడి చివరకు వారిరువురూ థాయ్‌లాండ్‌ను స్వంత దేశంగా గుర్తించారు. ఈ విధంగా థాయ్‌లాండ్ సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష పాలననుండి బయట పడింది.

1932 లో థాయ్ ప్రజలు నిరంకుశ రాజరిక పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపారు. పర్యవసానంగా రాజు పాలనకు పరిమితులు ఏర్పడ్డాయి. మొదటిసారిగా రాజ్యాంగం ప్రవేశపెట్టబడింది.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో 1941 నుండి 1945 వరకూ ఈదేశం జపానీస్ ఆక్రమణలోవుంది. యుద్ధానంతరం అమెరికన్ సామ్రాజ్యవాదులు థాయ్‌లాండ్ రాజకీయ ఆర్థికరంగాల్లోప్రవేశించి క్రమంగా ఆదేశాన్ని తమ నయా వలసదేశంగా మార్చివేశారు.

కమ్యూనిస్టులను అణచివేసే మిషతో అమెరికా సామ్రాజ్యవాదుల లొత్తు అయిన థాయ్ సర్వసైన్యాధిపతి థానాట్ 1958 లో తిరుగుబాటు జరిపి, అధికారాన్ని హస్తగతం చేసుకొని నామమాత్రంగా వున్న పార్లమెంటును రద్దుచేశాడు. రాజకీయ పార్టీలను నిషేధించి, వందలాది దేశభక్తులను అరెస్టు చేయించి, ప్రజాస్వామ్య హక్కులను నేలరాచాడు. దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదుల యుద్ధస్థావరంగా మార్చివేశాడు.

థాయ్‌లాండ్‌లో నేడు అమెరికా వారికి చెందిన 60 యుద్ధ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 65 వేల అమెరికన్ సైనికులు, 400 యుద్ధ విమానాలున్నాయి. అమెరికన్ యుద్ధోన్మాదులు థాయ్‌లాండ్‌లోని తమ స్థావరాలనుండే ఉత్తర వియత్నాంపైన, లావోస్ దక్షిణ వియత్నాంలోని విముక్తి స్థావరాలపైన విమాన దాడులు చేస్తున్నారు.

సామ్రాజ్యవాదులు సృష్టించిన 'సియాటో' యుద్ధ కూటమి ప్రధాన కార్యాలయంకూడా బాంకాక్ లోనే వుంది.

రాజకీయ వ్యవస్థ

థాయ్‌లాండులో ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటుగాని, మంత్రివర్గంగాని ఏనాడూలేదు. 1968 లో ఏర్పరచిన నూతన రాజ్యాంగాన్ని అనుసరించి థాయ్‌లాండ్ పార్లమెంట్‌లో 219మంది సభ్యులుగల దిగువ సభ(పీపుల్సు రిప్రజెంటేటివ్స్) 100 సభ్యులుగల ఎగువసభ (సెనేట్)వుంటాయి. పరిమిత ఓటింగ్ పద్ధతిపై దిగువసభకు ప్రతినిధులు ఎన్నుకోబడతారు. కాని, వీరికి మంత్రివర్గాన్ని ఏర్పరచే హక్కుగాని, దేశ పాలనా వ్యవహారాలను నిర్వహించే హక్కుగాని వుండవు. రాజు భూమిబల్‌తుల్యదేజ్‌యే ప్రధానమంత్రిని నియమిస్తారు. సర్వాధికారాలనూ చెలాయిస్తారు.



ఎరిపాలనా సౌలభ్యంకోసం థాయిలాండ్ 71 రాష్ట్రాలుగా విభజింపబడింది.

రాజకీయ పార్టీలు: ఎన్నికలు

థాయ్‌లాండ్‌లోని నిర్బంధ చిహ్నాలవల్ల ఆ దేశంలోని రాజకీయపార్టీలు నేటికీ పరిణతి చెందలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో థాయ్‌లాండ్‌లోని అమెరికా కీలుబొమ్మ పాలకులు జరిపిన ఎన్నికల్లో ఈ క్రింది ముఖ్యమైన పార్టీలు పాల్గొన్నాయి.

(1) ఈ ఎన్నికల్లో థాయ్‌ప్రధాని థానమ్ కిట్టికాకోరన్ నాయకత్వానఉన్న యునైటెడ్ థాయ్ పీపుల్సుపార్టీ 75 స్థానాలు గెలుపొంది ఈ పార్టీ మితవాద కమ్యూనిస్టు వ్యతిరేక పార్టీ. (2) డెమోక్రాటిక్‌పార్టీ (57 స్థానాలు). ఈ పార్టీ మితవాద, రాజరికపార్టీ. (3) పీపుల్సుపార్టీ (2 స్థానాలు) ఈ పార్టీ సోషలిస్టుభావాలుగల పార్టీ చైనాతో సహా అన్ని దేశాలతోనూ సత్సంబంధాలను కోరుతుంది. (4)పకాసమిస్ట్ యునైటెడ్ ది ప్రంట్ (4 స్థానాలు) ఈ పార్టీ సోషలిస్ట్‌పార్టీ చైనాను గుర్తించాలని డిమాండ్ చేస్తోంది. (5) డెమోక్రటిక్ ఫ్రంట్ : (7 స్థానాలు) ఈ పార్టీ థాయ్‌లాండ్ నుండి అమెరికా సైన్యాలు నిష్క్రమించాలని డిమాండ్ చేస్తోంది. యివిగాక మరికొన్ని చిన్న రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల్లో పోటీచేశాయి.

విముక్తి పోరాటం

1930 తరువాత థాయ్ కమ్యూనిస్టుపార్టీ నిర్మించబడింది. కాని, అది నాటికీ వేరుగు చూడలేదు. క. పా. కృషివల్లనే థాయ్‌లాండ్‌లో 1044 తరువాత కార్మిక రైతు సంఘాలు నిర్మింపబడ్డాయి.

థాయ్‌లాండ్ నుండి అమెరికన్ సామ్రాజ్యవాదులను గెంటివేసే నిమిత్తమూ నిరంకుశ పాలనను కూలద్రోసే నిమిత్తమూ 1965 జనవరి 1 థాయ్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన దేశభక్తి సంఘటన ఏర్పరచబడింది. ఈ సంఘటన నాయకత్వానే ఆగస్టు 7 నుండి శత్రువును వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరుగుతోంది. నాటినుండి విముక్తి దళాలు శత్రు స్థావరాలపై 1100 దాడులు చేసి 2400 మందిని సంహరించాయి, సంహరించిన వారిలో పెక్కుమంది అమెరికన్ సైనికులుకూడా కలరు. ఈనాడు సాయుధ పోరాటం థాయ్‌లాండ్‌లోని 71 రాష్ట్రాల్లో 30 రాష్ట్రాలకు వ్యాపించింది. ఈ పోరాటంలో ముఖ్యంగా దేశ ఈశాన్యప్రాంతంలో (లావోస్ సరిహద్దులో) నివసిస్తున్న మియో తెగవారు పాల్గొంటున్నారు.

విముక్తిసైన్యాలపై

"బంగారు పంజరం"లో గీతాంజలి, శోభనబాబు

చిత్రసీమలో...

మైసూరులో "భలే అబ్బాయిలు"

"కలగన్నానే ... నేనొక కలగన్నానే
ఆ కలలో వయ్యారి నిన్నేచూశానే"

అన్న పాటతోనే. సుశీల ద్విగళగీతకు యిటీవల మైసూరులోని బృందావన్ గార్డెన్సులో జరిగిన బోర్డర్‌లో కృష్ణ, కె. ఆర్. విజయలమీద చిత్రీకరించారు. మార్చి 7 వ తేదీనుంచి రీహార్సింగ్ ప్రారంభం కాగలదు. మార్చి 19 వ తేదీన ఆంధ్రలో తొలిఫిలిమ్స్‌ద్వారా ఈ చిత్రం విడుదల కాగలదు.

ఇందులో ముఖ్యపాత్రలను గుమ్మడి. కృష్ణం రాజు, కృష్ణ. రాంమోహన్, రేలంగి, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, భూపాళ్. జగ్గారావు, కె.వి చలం, వల్లభజోశ్యుల శివరాం, కె.ఆర్. విజయ, గీతాంజలి ఛాయాదేవి, వండర్ బాయి, టి. జి. కమల. ప్రత్యేకతలతో పాటు నిర్మాత తోట సుబ్బారావు కూడా జడ్జిపాత్ర ధరించారు. పినిశెట్టి సంభాషణలు రూపొందించారు. సంగీతం : పుంటసాల. పేకేటి శివరాం దర్శకత్వాన రూపొందించిన ఈ చిత్రానికి నిర్మాణం తోట సుబ్బారావు.

నకిలీ పోలీసుల ఆటకట్టు

ప్రసాద్ యిల్లు ఆనందంతో కళకళ లాడుతుంది. మిత్రులంతా కలసి ఆతని యింట్లో విందు చేసుకుంటున్నారు పార్టీ డ్రెస్ కార్యక్రమం కూడా అందులో తోడి బాయి. వ్యవహారమంతా హడావిడిగావున్న సమయంలో ప్రసాద్ స్నేహితుడు కె. బి. రావు ఇద్దరు నకిలీ కానిస్టేబుల్స్‌తో హడావిడిగా ఇన్‌స్పెక్టర్ వేషంలో నానాహంగామా చేస్తూ లోపలికి ప్రవేశించాడు.

ఎవరు ప్రసాద్... ఎక్కడ ప్రసాద్... ఏమిటి ప్రసాద్...? అంటూ గబగబ వాగాడు.

ఈ హడావిడికి హడలిపోయింది ప్రసాద్ తల్లి శాంతమ్మ. ఏమిటిదాబూ... ఏం జరిగింది. దీనంగా అడిగింది.

అరెస్టు వారెంట్.

మా అన్నయ్య ఏం చేశాడు? భయంతో చూసింది ప్రసాద్ సోదరి లీల.

ఇంకేం చేయాలి? చెయ్యాల్సిందంతా చేసేశాడు. ఎవ్వరూ లేకుండా చూసి...చూసి... ఓ అందమైన అమ్మాయిని..." అంటూ ప్రక్కకు చూశాడు. కె. బి. అంతే! ప్రాణాలు పోతూన్నట్లయినాయి. ప్రసాద్ యిటే వస్తున్నాడు, "అ...చూసి..." అంటూ అచ్చి ఎదురు నిలుచున్నాడు-ప్రసాద్.

"ప్రసాద్ అంటే నువ్వేనా?" తొరిపోతున్న ధైర్యాన్ని చిక్కబట్టుకుంటూ బిగ్గరగా అరిచాడు.

అవునన్నట్లు తలూపాడు ప్రసాద్.

"అయితే ఆయామ్ అరెస్టు...కాదు... యూ ఆర్ అరెస్టు..." మాటలు పూర్తికాక ముందే కె. బి. ఫ్యాన్ వేగ మోత మ్రోగింది. "కొట్టకురా బాబోయ్....." అంటూ శరణు వేడాడు.

"ఏమిటి దాబూ యిదంతా?" శాంతమ్మ అర్థంకాక అడిగింది.

"వీడు మన కె.వి గాడమ్మా ఒరేయ్... నువ్వు యిక్కడే వుండి మన వాళ్ళెవరెవరు వస్తుంటారో జాగ్రత్త కనిపెడ్తూవుండు" అని ప్రసాద్ లోనికి చెప్పిపోతాడు.

హాస్యమయిన వీపును సరి చేసుకుంటూ కె.వి. నకిలీ పోలీసు మిత్రులతో వీడిలు ముట్టించుకోవడంలో మునిగిపోయాడు పగ చేసంలో వచ్చిన అతని ప్రియురాలు సుబ్బలక్ష్మి దూరంనుంచే అంతా కనిపెట్టింది.

"హల్లో! యిన్‌స్పెక్టర్" అంటూ దగ్గరగా వచ్చి లుజం విరిగిపోయేట్లు తట్టింది.

"అబ్బ!" అంటూ తూలిపడబోయి నిలద్రొక్కుకొన్నాడు. "ఈ దెబ్బ మన పార్టీ లోది కాదే. మరెవరి దెబ్బ" అనుకున్నాడు స్వగతంలో. "ఎవరు నువ్వు?" అంటూ గద్దించాడు.

"సుబ్బులక్ష్మి ఎక్కడ...నన్ను పార్టీకి రమ్మంది ...నాతో కారెక్కింది... ఏకౌంటు కొచ్చింది. మాది పబ్లిక్ లవ్ అంటే దాహటవు ప్రేమ. అ...జెబిగాడితో మాత్రం చెప్పకు" అప్పుడే దిగిన లండన్ దొరలా మాటాడింది.

"ఏం" అన్నాడు ఆ ముదం త్రాగిన ముఖంతో.

"వాడు వట్టి ఫూల్" అంటూ లోలోన నవ్వుకుంటూ దాటిపోయింది.

"అ..." అంటూ అలాగే కొయ్యబారి పోయాడు కె. బి. రావ్.

ఫిబ్రవరి 1 వ తారీఖునుండి 11 వ తారీఖు వరకు వాహినీ స్టూడియోలో అవిరామంగా జరిగిన దిగ్విజయా ఫిలిమ్స్‌వారి సరికొత్త సాంఘిక చిత్రంలో కడుపుబ్బ నవ్వించే దక్కని విసూర్ల పోకడలతో నిండిన ఈ హాస్య సన్నివేశం చిత్రీకరింపబడింది.

ప్రసాద్‌గా హరనాథ్. కె. బి. రావ్‌గా కె. వి. చలం, సుబ్బలక్ష్మిగా రమాప్రభ. శాంతమ్మగా టి జి. కమలాదేవి, లీలగా కుమారి లత నటిస్తున్నారు.

ఈ చిత్రంలో హరనాథ్. నాగయ్య. రామకృష్ణ. కె. వి. చలం. మిక్కిలినేని, రావి కొండలరావు, విజయనిర్మల, రమాప్రభ, ఛాయాదేవి, రూప్రీ, టి. జి. కమలాదేవి, కుమారి లత నటిస్తున్నారు.

సంగీతం. టి. చలపతిరావు: దర్శకత్వం : కోనాద్రిరావు:

రాయల ఫిలింస్‌విడుదల.

"సత్తెకాలపు సత్తెయ్య" చిత్రంలో శోభన్‌బాబు, రాజశ్రీ

"కథా నాయకుడు" దర్శకునితో.....

శ్రీ కె. హేమాంబరధరరావు ప్రతి ఏడు. ప్రగతికి ఓ మెట్టుగా చెప్పుకోదగు తున్నది "కథా నాయకుడు" చిత్రం.

శ్రీ హేమాంబరధరరావు విజయవాడకు వచ్చినసందర్భంగా 7 వతేదీఉదయం హోటల్ మనోరమలో పూర్ణా పిక్చర్స్‌వారు పత్రికల వారిని ఆహ్వానించి ఆయనతోపాటు అల్పాహార విందు నొసగారు.

ఈ సందర్భంగా పూర్ణా పిక్చర్స్ అధినేత శ్రీ కామరాజ్ మాట్లాడుతూ యువదర్శకుని సామర్థ్యాలను కొనియాడారు. కథానాయకుడు చిత్రం సెంట్రల్ బిరియా క్రొత్తది కాక పోయినా దానిని చిత్రీకరించిన తీరు గొప్పగా వుందన్నారు. చలనచిత్రాల మంచిచెడులకు న్యాయనిర్ణేతలయిన ప్రేక్షకులు ఈ విషయాన్ని ధృవీకరించారని అన్నారు. ఇందుకు నిదర్శనంగా తొలి వారం కలెక్షన్లను ఉటంకించారు.

శ్రీ హేమాంబరధరరావు మున్ముందు మంచి చిత్రాలను తీయాలని, అలాగే త్వరలోనే ఇతరభాషల సినీతెరపైకి ప్రవేశించాలని శ్రీ కామరాజు ఆకాంక్షించారు. ఇతర భాషా చిత్రాల తెరకెక్కినా తెలుగుతెరను మరచి పోవద్దని సలహా యిచ్చారు.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చిత్రాల నిర్మాణం సంఖ్య పెరుగుతున్నా. జయప్రదం అయేవి తక్కువగావున్న ఈదశలో ఇటువంటి మంచిచిత్రాన్ని నిర్మించినందుకు యువదర్శకుడుగర్వపడాలనిలాగే అటువంటిచిత్రాన్ని విడుదలచేసిన డిస్ట్రిబ్యూటర్‌గా తానూ గర్వపడుతున్నానన్నారు.

నవరంగ్ పబ్లిసిటీస్ శ్రీ కె. వెంకటేశ్వర్లు పాత్రికేయులను శ్రీ హేమాంబరధరరావుకు పరిచయం చేశారు.

హిందీ చిత్ర సమీక్షలు

జ్యోత్ జలే

ఉత్తమ చిత్రాలు, సమాజానికి సన్మార్గాన్ని ప్రకోపించే చిత్రాలు అగుపించడం బహుఅరుదుగా వున్న ఈ కాలంలో పిన్నలు, పెద్దలు చూచి భావితరం భవితవ్యాన్ని తీర్చి దిద్దవలసిన కర్తవ్యాన్ని గుర్తెరగమని ప్రబోధించే చిత్రం "జ్యోత్‌జలే"ను నిర్మించిన నిర్మాతలు అభినందనీయులు.

విద్యార్థిలోకంలో అశాంతి ప్రపంచ వ్యాప్తంగా ప్రబలివున్న ఈ రోజుల్లో ఆ అశాంతికి కారణాల గురించి పలువురు పలు విధాలుగా ఆలోచిస్తున్నారు. వలరకాల నిర్ణయాలకు వస్తున్నారు. ఆ అశాంతికిగల మూల కారణాలలో కొన్నింటిని వివరించారు ఈ చిత్రంద్వారా.

తండ్రి త్రాగుబోతైతే పిల్లలెలా తయారౌతారు? మన పిల్లవాడు తప్పుచేశారని ఎవరైనా చెప్పినా "మావాడు మహామంచివాడని" సమర్థిస్తూ, చెప్పవచ్చిన పెద్దమనిషిని దీపాట్లు పెట్టే తల్లితండ్రులుండగా వారి సంతతి ఏ మార్గంలో పయనించగలదు? ఇలా ఇంకెన్నో.

కాబట్టి భావిభాగ్య విధాతలైన బాలలను సన్మార్గంలో పెంచవలసిన తొలి కర్తవ్యం తల్లిదండ్రులది!

తదుపరి వారి మానసిక వికాసానికి తోడ్పడవలసిన బాధ్యత గురువులది!!

వారు పెరిగే సమాజం మూడవ కారణం!!!

దీనినే కథా వస్తువుగా ఎంచుకొని సువర్ణ ఫిలిమ్స్ పతాకం క్రింద నిర్మించిన చిత్రం జ్యోత్‌జలే.

నిరూపరాయ్ అభిభట్టాచార్య, రుచిలోన్, వరదేశి తమతమ పాత్రల్లో జీవించారని చెప్పవలసివుంటుంది. పాత్రల ఎన్నికలో దర్శకుడు చూపిన శ్రద్ధ. బాలతారలు మొదలుకొని అగ్రశ్రేణి నటులవరకూ పాత్రలను పోషింపజేసిన తీరు కొనియాడదగినది.

ఇటువంటి చిత్రాలు జోలికిపోతే వ్యాపారమ, ఆర్థికంగా బతికి బయటపడలేము అని నిర్మాతలు చెప్పుచూపుతున్న ఈ దశలో సాహసించిన ఈచిత్ర నిర్మాతలు, కె హెచ్. భావా. వసంతకుమార్‌గోనీలు ప్రశంసార్హులు.

సమాజంలో ఒక విధమైన మంచి ఆలోచనను రేకెత్తించే ఇటువంటి చిత్రాలకు ప్రభుత్వం ఆర్థికంగా సహాయ పడవలసిన అవసరముంది. "జ్యోత్ జలే" చిత్రానికి మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు వినోదపు పన్నును మినహాయించాయి.

ఈ చిత్రదర్శకుడు ఉత్తమ చిత్రాలకు సారథ్యం వహించిన శ్రీ సత్యేన్‌బోస్. సంగీతం - వసంత ప్రకాశ్.

శ్రీ వి. ఆర్. ఆర్. పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం త్వరలో విడుదల కానున్నది.

—మసూరా

'జ్యోత్ జలే' లో ఒక దృశ్యం

మేరేహుజూర్

నవాబ్‌సలీం (రాజ్‌కుమార్) గానా, తరగాలలో తేలియాడే స్వభావంకల వ్యక్తి. ఓరోజు అనుకోకుండా ఓ అమ్మాయిని చూశాడు. ప్రేమించాడు. ఆ అమ్మాయి పేరు సాల్‌తానత్ (మాలాసిన్హా). తన అలవాట్లు నచ్చనంటేనీ మానుకుంటానని సాల్‌తానత్‌ను తనకు ఇచ్చి వివాహం చేయవలసిందిగా తన చెల్లి భ్యామాద్వారా ఆమె తండ్రికి కబురు పెట్టిస్తాడు.

అయితే ఆమె ఇదివరకే ఓ యువకని అక్తర్ హుస్సేన్ అక్తర్ / (జితేంద్ర)కు హృదయం ఇచ్చి వున్నందున సలీం అభ్యర్థన తిరస్కరింపబడింది. ఆ యువకని సలీం మిత్రుడు కూడాను.

అక్తర్, సాల్‌తానత్‌లకు ఓ కుమారుడు జన్మించాడు. అతన్ని సలీం అదరణతో చూస్తుంటాడు.

ఇలా కథ, కాలం జరుగుతుండగా అక్తర్ ఓ వేశ్య(ఫరానా)కు దాసుడై తుదకుభార్యను తిరస్కరిస్తాడు.

మున్నాకు జబ్బు చేస్తుంది. సలీం కొరకు కలవరిస్తుంటాడు. ఆ పరిస్థితిలో సలీం నిత్యం వచ్చి మందుత్రాగిస్తూ స్వస్థత చేకూరుస్తాడు. అయితే లోకం పూడుకొంటుందా. కోడై కూసింది. సలీంకు సాల్‌తానత్‌తో రంకు తనం అంటగట్టింది.

సాల్‌తానత్ ఆత్మహత్యకు సిద్ధపడింది. అయితే మున్నా కొరకు జీవించడానికే నిర్ణయించుకుంటుంది. సలీంను పునర్వివాహం చేసుకుంటుంది. లోకం దృష్టిలో మాత్రమే ఆమె సలీం పతి.

అక్తార్ తను జీవితంలో ఏమి పోగొట్టుకున్నాడో తెలుసుకున్నాడు. ఒకరోజు సలీం ఇంటికి వచ్చి తనకుమారుణ్ణి చూచుకొని వెళుతుండగా సలీం చూశాడు. అతన్ని కలుసుకోవాలని వెంబడించాడు. ఒక క్రానింగ్‌లో కారు ఢీ కొడుకుంది. అక్తార్‌ను కలుసుకొని ప్రాణం విడిచాడు.

ఈ చిత్ర రచయిత, నిర్మాత, దర్శకుడు శ్రీ వినోద్ కుమార్. సంగీతం ; శంకర్ జైకిషన్.

రామకృష్ణా ఫిలిమ్స్‌ద్వారా ఈ చిత్రం విడుదలై ప్రస్తుతం గుంటూరులో ప్రదర్శింపబడుతున్నది.

—మ. సు. రా

కిస్మత్

మాతృదేశానికి ద్రోహంతలపెట్టి శత్రుదేశాలకు దేశ రహస్యాలు అమ్ముతూ, చివరకు రక్త సంబంధాన్నికూడా వదులుకోడానికి సిద్ధపడేవారిని. చివరకు వారు దేశభక్తుల చేతుల్లో ఏ విధంగా నాశనమయ్యేది ఇతివృత్తంగా తీసుకొని నిర్మించిన చిత్రం 'కిస్మత్'.

ఈ ద్రోహులముఠా అనవాళ్లు, అమాయకులు ఒకరికి దొరుకుతాయి. అవి పోలీసులకు దొరికేలోగా వాటిని ఎలాగైనా తిరిగి చేజిక్కించుకోవాలని ముఠా విశ్వప్రయత్నం చేస్తుంది. ఆ అనవాళ్ళు అన్నీ ఒక గిటార్‌లో భద్రపరిచి, దాని యజమానికి అప్పగించి అతను శత్రువుల చేతుల్లో మరణిస్తాడు. గిటార్ యజమానిపై ముఠా కన్నువేస్తుంది. గిటార్ రహస్యం తెలుసుకున్న ముఠా గిటార్ నెలాగైనా చేజిక్కించుకోవాలని అనేక విపలయత్నాలు చేస్తారు. గిటార్ యజమాని ప్రాణాలతో ముఠావాళ్ళు అనేక రకాలుగా చెలగాట మాడుతారు. చివరకు గిటార్‌ను దాని యజమాని, యజమాని తాలూకా ప్రియురాలిని, అతని మిత్రుని ముఠా బందిస్తుంది. కాని అదిఅసలు గిటార్ కాదని తేలిపోతుంది. శత్రువుల అనవాళ్ళతో వున్న అసలు గిటార్ పోలీసు వాళ్ళ చేతుల్లో పడుతుంది. అట చివరలో కథానాయకుడు (గిటార్‌యజమాని) శత్రువుల సందరిని మట్టుపట్టి తన ప్రియురాలు, స్నేహితుడుతో బయటపడతాడు.

ఈ చిత్రంలో విన్నడిత్, బిందు హెలెన్, హీరాలాల్. టున్‌టున్. ఉల్లాస్. కమల్. మెహరా నటించారు. మన్‌మోహన్ దేశాయ్ ఈ చిత్రానికి కథ దర్శకత్వం వహించగా ఓ. పి నయ్యర్ సంగీతం సమకూర్చారు. కమల్‌మెహరాల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.

ఈస్టమన్ కలర్‌లో నిర్మింపబడిన సైడ్ అప్ ఏషియా ఫిలిమ్స్‌వారి కిస్మత్ చిత్రం పెరైటీపిక్చర్స్‌ద్వారా ఆంధ్రలో విడుదలైంది.

—మోహన్.

చిరంజీవిలో చలం, మీనాకుమారి

1968 'ఫిలిం బ్యాలెట్' ఫలితాలు

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఫిబ్రవరి 23 వ తేదీన జరిగిన 1968 ఫిలిం బ్యాలెటు ఫలితాలు క్రింది విధంగా వున్నాయి.

ఉత్తమచిత్రంగా సుడిగుండాలు. ఉత్తమ దర్శకుడుగా, శ్రీ ఆదుర్తి సుబ్బారావు, సంగీత దర్శకుడుగా కె. వి. మహాదేవన్, నటుడుగా అక్కినేని నాగేశ్వరరావు, నటిగా శ్రీమతి జమున, క్యారెక్టర్ యాక్టర్‌గా ఎస్. వి. రంగారావు, హాస్యనటుడుగా పద్మనాభం, సహాయ నటుడుగా ఆంధ్ర మోహన్. సహాయనటిగా విజయనిర్మల, రచయితగా ఎన్. ఆర్. నంది, బాలనటుడుగా రాజ్‌కుమార్ [రాము], బాలనటిగా బేబి రాణి (పాపకోసం). కొత్తనటుడు జయకృష్ణ. కొత్తనటి అనిత (నిండు సంసారం) ఎన్నికయ్యారు.

విజయాలో బాలలకు ప్రత్యేకప్రదర్శనలు

విజయవాడ బాలల చిత్రోత్సవ కమిటీ ఆధ్వర్యాన శ్రీ విజయాలో ఈ నెల 9 వ తేదీ ఉదయం 9-30 గంటలకు బసంత్ పిక్చర్స్ వారి శ్రీరామ భక్తహనుమాన్ (తెలుగు) పూర్తి వంపరంగులచిత్రం బాలలకు ప్రత్యేక ప్రదర్శనలు చూపబడును.

బాలలను వెంట తీసుకొని వచ్చు ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలకు ఉచిత ప్రవేశం కలదు.

బాలలకు ప్రవేశం 0-43 పైసలు. 0-20 పైసలు.



"భలే మాష్టారు"లో కృష్ణంరాజు, విలా.

చిన్న కథ

[4వ పేజీ తరువాయి]

తున్నారు. జీవితంలో అట్లాంటిది ఒకపుడియు చాలు, నారాయణధన్యుడు.

రామేశంగారుఅన్నారు "నారాయణగారూ! ఇవ్వాళనిజంగా నాకుచాలా సంతోషంగా వుందండీ. దేశానికిమీలాటి త్యాగధనులే కావాలి.మీ పరిచయంకలగడం. మాభాగ్యంగా భావిస్తున్నాము. ఇకమీరువెళ్ళి పడుకోండి. ఇక్కడమేం మాట్లాడుకోవలసిన విషయాలు ఇంకావున్నవి. అన్నివిషయాలు ఉదయం మాట్లాడుదాం."

సెవ్వు చేసింది మంచిపనే కానీ. కలకు మించిన వాగ్దానం చేశాపేమో ననుపుంటున్నాను. ఆలోచించే వాగ్దానం చేశావా? అన్నాను సమర్థించటం. నారాయణ కొంచెం ఉద్విగ్నుడై వున్నమాట నిజమే కానీ, పదివేలు దానం చేసే తాహతు లేదు.

నారాయణ నవ్వి పూరుకున్నారు స్థిత ప్రజ్ఞునిలా.

"డబ్బు ఎట్లా సర్దుతావ్?" అన్నాను.

"చూస్తూ వుండు" నారాయణ అన్నాడు.

నారాయణ ఎట్లా వాగ్దానం నెల్లించుకుంటాడు, నాపూహ కందలేదు నారాయణ నిశ్చితంగా నిద్ర పోయ్యాడు.

ఉదయం మేం కాఫీ తీసుకుంటుండగా గ్రామ పెద్దలువచ్చి కలిసారు. మరోసారి కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చారనుకున్నాను. కానీ అదేంకాదు. నారాయణ ఇచ్చేడబ్బు అవసరంలేదని చెప్పడానికి వచ్చారు!

కారణాలు రామేశంగారు వివరించేశారు.

"మీరు పరాయి గ్రామస్తులు. మీ బిడారియంతో మేం స్కూలు కట్టుకుంటే-అది మా పూరికే ఒక రకమైనఅవమానం. మా స్కూలు కొరకు-మేము కష్టపడటం న్యాయంగా వుంటుంది. మీరు అక్కడనుంచి వచ్చిన తర్వాత రాత్రే మేము ఈ నిర్ణయానికి వచ్చాము"

"నాకు కావలసింది మీ పూరికొక స్కూలు భవనం. మీడబ్బుతో మీరే కట్టుకుంటామంటే నా అభ్యంతరం లేదు" అన్నాడు నారాయణ.

గ్రామస్తులంతా తీర్థ ప్రజగా వచ్చి నారాయణనూ నన్నూ, జీవుడగ్గర దిగబెట్టేరు.

"వాగ్దానం నిలబెట్టుకోవలని వచ్చింది. డబ్బు ఎట్లా సంపాదించే వాడిని నారాయణ" అన్నాను జీపులోపోతూ.

"ఇట్లా జరుగుతుందని నాకు ముందే తెలుసును లాయరుగారూ. రామేశంగారి లాటి ఆదర్శవాదులు - ఏ పదవిలో, తమ చేతుల మీదుగానే జరగాలనుకుంటారు. పార్టీల ప్రమేయం కానీ, వ్యక్తుల ప్రమేయంకానీ వాళ్ళు సహించరు". అన్నాడు నవ్వుతూ నారాయణ :

హసీనామాన్ జాయెగీ

శశికపూర్ ద్విపాత్రాభినయంతో. "బనిత" ఆనీ వాకర్ - అమిత మొదలగు వారితో మంగతోరామ్ ఫిలిమ్స్ వారు నిర్మించిన, ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం "హసీనామాన్ జాయేగీ".

ఈ చిత్రానికి కల్యాణ్‌జీ. ఆనంద్‌జీ సంగీత దర్శకులు. దర్శకుడు ప్రకాశ్ మెహ్రా.

క్రొత్త ప్రొడ్యూసరు - సరికొత్త దర్శకుడు - సాధారణ నటీనటులతో - నిర్మించిన ఈ చిత్రం. ఉత్తర హిందూస్థాన మంతటా అనుకోనిదాక్స్ ఆఫీసు రికార్డులను నెలకొల్పినట్లు తెలుస్తూంది.

ఆంధ్ర ఏరియాకు హక్కుదారులైన శ్రీ దుర్గా ఫిలిమ్స్. విజయవాడ వారి ద్వారా త్వరలో విడుదల కానున్నది.

● బొడ్డా ధర్మరాజు నిర్వహణలో తోట రామమోహనరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి "మమత" అన్న పేరును భాయం చేశారు.

షత్రంజ్‌లో శశికళ, మొహమూద్

రష్యాలో చూపుతున్న పిల్లల చిత్రాలు

పెద్దవాళ్ళకోసం తయారుచేసిన చిత్రాలకూ, ప్రత్యేకంగా పిల్లలకోసం తీసిన చిత్రాలకూ. మధ్యఅంతరం ఒక్కొక్కప్పుడు పూర్తిగా కనబడకుండాపోతుంది. మానవసమస్త్వంయొక్క అంతరాంతరాలలోకి చొచ్చుకుపోయి. నడవడిక రూపొందే క్రమంలో బిడ్డలలో కనిపించే మానసికోద్వేగాలను నిశితంగా పరిశీలిస్తూ, చిత్ర నిర్మాతలు జీవితపు కొలతలు పోతున్నారేమో, పిల్లలకోసం ఉద్దేశింపబడిన చిత్రాలు పెద్దవాళ్ళకు కూడా ఆసక్తి కలిగిస్తున్నాయి. ఒక్కొక్కప్పుడు ఆ చిత్రాలను పెద్దలకోసం తీశారా పిల్లల కోసం తీశారా అన్న వాగ్వాదాలు కూడా పుడుతున్నాయి.

"గంట మోగుతూంది. తలుపు తియ్యి" అన్న చిత్రం విషయంలో సరిగ్గాఅదే జరిగింది. దీనిని తీసినది ఎ మిత్తా. స్క్రీన్ ప్లేవ్రాసింది ఎ. వొలొదిన్. అనేక చిత్రముల విషయంలో కూడా యిదే జరుగుతుంది. ఏమీ సందేహం లేదు.

పిల్లల చిత్రాలనే పెద్దవాళ్ళు చూస్తున్నారు

ఇష్టమైన మానవ సంబంధాలలోని సౌందర్యం చూసి. పిల్లలు తమకూ తమ ప్రవర్తనకూ పరిశీలించుకోనేటట్లు చేయదలచానని మిత్తా చిత్రం తీసేటప్పుడు అన్నారు. దీనిలో ప్రధానపాత్ర తాన్యా అనే కౌమార దశలోవున్న అమ్మాయి. కొత్త మనుష్యుల పరిచయం ప్రభావంలో తనచుట్టూవున్న పెద్దవాళ్ళ జీవితాల ప్రభావంలో ఆమె ప్రేక్షకుల కళ్ళముందు ఎదుగుతుంది. దానిలో కనిపించే పెద్దవాళ్ళు - కోల్యానోవ్. తాన్యా తల్లి. యువ ఎయిసీర్ నాయకుడు తదితరుల పాత్రలు ఎంతో తెలివిగా చిత్రింపబడ్డాయి జీవితంలో ఎదురయ్యే సమస్యలనవి బహు సూక్ష్మంగా చిత్రిస్తున్నాయి పరిశీలంగా విమర్శకులు రచయితయొక్క మూల భావాన్ని కథలోని అసలు భావాన్ని మరచిపోయి. దానిని పెద్దల చిత్రాలతో జతకట్టడం ప్రారంభించారు.

పిల్లల చిత్రాలలో బాలా శ్రేష్టమైనదిగా "గంట మోగుతూంది - తలుపు తియ్యి" ఎన్నో అవార్డులు పొందింది. అతి సాధారణమైన, ఆకర్షణీయ విషయాలలో ఏదో విప్లవాత్మకమూ, అద్భుతమూనైన అంశాన్ని, పైకి చాలముఖ్యంగా కనిపించేవానిలోని అల్పాల్ప అంశాన్ని చూడగల్గునట్లు ఆ చిత్రం బాల ప్రేక్షకులను తోర్చుతుంది.

"ముఖాముఖి సంభాషణ" అనేది ఒక చిత్రం. దీనిని బి. వ్రతోవ్ డైరెక్టుచేశారు. ఆశలన్నీ విపలమైపోయిన ఒక కుటుంబం యొక్క సమస్యలు. పిల్లల పెంపకాన్ని క్లిష్టపరుస్తున్న జీవిత పరిస్థితుల వైరుధ్యాలు దీనిలో చిత్రింపబడినాయి. జీవితంలోని చేదు నిజాల్ని ఆ చిత్రం కనబరుస్తూంది. కొన్ని సమస్యలు అపరిష్కృతంగా అలాగే మిగిలిపోతాయి, ఇది కూడా కౌమార దశలో వున్న ప్రేక్షకులకు సరిపడ్డ చిత్రమేనా అన్న దర్శనం రేపింది.

అభిప్రాయ భేదాలు

అటువంటి చిత్రాల మీద అభిప్రాయ భేదం వుంటుంది. పిల్లలకు చెడ్డను ఎదుర్కోవడం నేర్పాలనే అభిప్రాయమే నాదీను. చిక్కుల్లో పడ్డప్పుడు ఏం జరిగిందో తెలుసుకోలేపోతున్న పట్టంలో, వానిని గురించి తెలివిగా చెప్పాలి. మానవ సంబంధాలలోని క్లిష్టతను బోధించాలి. దండాచారాన్నీ, అవినీతినీ అసహ్యించుకోనేటట్లు పిల్లలకు నేర్పాలి.

పిల్లలకు దిగ్మాత్రంగా కళా ప్రపంచాన్ని మొట్ట మొదట పరిచయం చేయగలవి చలన చిత్రాలే సినీ-వారు అనుకరించడంలో స్వభావాలలోఆదర్శోచిత పాత్రలు వానిలోఅభిస్థాయీ మన స్త్వాభిప్రేతలూ, బోధకులూ ఏవారో నిరూపించారు.

అందుచేతనే "శీతాకాలపు అరుణోదయం." "ఒక సామాన్య బాలిక" - అనే చిత్రాలకు అంత ప్రశస్తి వచ్చింది. ఈ రెండింటా కూడా నాడీను ఎదుర్కొని సోవియట్ ప్రజలు నడిపిన దేశ రక్షణ యుద్ధ ఘట్టాలే చిత్రింపబడ్డాయి భిన్న భిన్న రైతులూ రెండూ కూడ ఎంతో గొప్ప పని కృత్యాలు చేయగలిగిన బాలుర్ని గురించి, ఎంతో ధైర్య సాహసాలు కనబరుస్తూ, ఇతర ప్రజల హృదయాలను ఉత్తేజపరుస్తున్న వారిని గురించి చిత్రించాయి మానవులిలోని మంచి చెడ్డలకుసంబంధించిన మూల నైతిక సూత్రాలను గురించీ, మానవ సమాజానికి అనర్హమైన దానిని గురించి యీ రెండూ బాల ప్రేక్షకుల్ని ఉద్బోధిస్తున్నాయి

యుద్ధ కథలద్వారా బాలల శౌర్యాలు ప్రకటన

యుద్ధ కథలు చిత్ర నిర్మాతలకు అనంతావకాశాలు కలిగిస్తున్నాయి. ఆ నాటికాలాన్ని మన కళ్ళముందు చూపగల బాలచిత్రాలు అనుభవాలను చిత్రింపడం, సమాజం పరిష్కరిస్తున్న సార్వజనిక సమస్యల్ని చిత్రింపడం. తమ దేశాన్ని అజేయంగా తయారు చేసిన సోవియట్ ప్రజల లక్షణాలను చిత్రించడమూ ద్వారా పెద్దవారి చిత్రాలలాగే యివి కూడా విజయవంతం అవుతున్నాయి. శత్రువు తోడి యుద్ధంలో తన జీవిత దశ్యాన్ని చూసుకొని, సైనిక జీవితం తప్ప మరొక జీవితాన్ని పూహించలేకపోయిన ఒక అనాథబాలునికథను (వి. కతయేవ్ కథ ఆధారంగా తీసిన "సైన్య దళ సంతానం") కొన్ని ఏళ్ళ క్రితం బాలురు చూశారు.

"ఏది ఎల్లా జరిగింది" చెప్పడమేగాక. ఆయా పటముల యాథార్థ్యాన్ని ఆధునిక కాలపు బాలురకు చెప్పిపుచ్చుకూ, స్వభావమూ, నడవడికా రూపొందిన పద్ధతిని కనబరిచేటందుకూ. యుద్ధ కాలపు కష్టాలలో యువకుడు స్వల్పకాలంలోనే పరిపక్వం కావడాన్ని చూపేటందుకూ యీ పేళచిత్రాలు పాత్రలను చిత్రిస్తున్నాయి.

దీనికి ఉదాహరణగానూ ఇటీవలనే విడుదల అయిన "ఇవాన్ మాకరిక్" అనేచిత్రాన్ని పేర్కొనవచ్చు. తన ఎని, తనజీవితమూ బలంగా, పూర్తి పేరున పిలవబడే అర్హతను సంపాదించుదున్న ఒక బాలుడుకథ అది. చిత్రం ముగింపులో కనబరచిన అంశాలు ఇంచుమించు వంకేతాత్మకంగా వున్నాయన వచ్చు. ఒక పెద్ద వర్క్‌షాపు. దానిలో పిల్లలు యంత్రం ఎరికరాలతో ఏనిచేస్తున్నారు. వారి పెనుకవయస్సుమళ్ళిన పోర్మను నడుస్తూ, వారి పనితీరు పరిశీలిస్తున్నాడు. సంహరిస్తున్నాడు. మధ్య మధ్య ముక్కు దీనుకోవడంనహా నెమ్మదిగా సాగుపడుతున్నాడు. నిజంగా జరిగినదంతే. యుద్ధ కాలంలో, యుద్ధానికి వెళ్ళిన తండ్రులు చేయవలసిన పనులు భారాన్ని పిల్లలూ, యౌవనారంభ దశలో అడుగిడిన వారూ తమ భుజాలకు ఎత్తుకున్నారు, ఎంతో కాలం ముందుగానే వారిలో బాల్యం అదృశ్యం అయిపోయింది. యౌవనారంభ దశలోనే వారు పెద్ద వారిలా వ్యవహరించవలసి వచ్చింది. వారి జీవితంలో శ్రమ ఒక ప్రధానాంశం అయింది.

పిల్లల చిత్రాల యెడల ఆదరణ

దృఢదీక్ష, నిజాయతీ, యథార్థమైన దయాభావం - గురించి ఈ చిత్రం బాలదక్కగా చెప్తూంది.

"ధాన్యనగరం - తాష్కెంట్", "మహాట్యానేవ్", "చాపాల్ పులిపిల్లలు" అనే చిత్రాలలో అనుకరించడానికి అనువైన మంచి పాత్రలున్నాయి. వీటన్నింటిలో మంచి కథా, ఎన్నో మంచి పాటలూ వున్నాయి.

సాహసగాథలే ఎంతో ఆదరం పొందుతున్నాయి. ఇ. కెర్సోవాన్ డైరెక్టుచేసిన "పట్టుబడని ప్రతిధ్వంసకులు" దాని ఆధారిత కథ చిత్రించిన "పట్టుబడని ప్రతిధ్వంసకులు తదువాత వీరకృత్యాలు" చాలా ఆదరణ పొందాయంటే అదే కారణం.

ఈ రెండు చిత్రాలలోని కథా 1917 - 1922 ల మధ్య రష్యాలో జరిగిన అంతర్యుద్ధ కాలంనాటిది. దానిలోని ప్రధాన పాత్రలు - కేవలం చిన్న పిల్లలు వస్తుతః సాహస కృత్యాలు సాగించడంలో కనబరచిన నేర్పు యీ చ